

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,2 జూన్ 2025

8 పేజీలు


### భవిష్యత్తులో మినీ మాల్స్‌గా

# రేషన్ దుకాణాలు




- రాబోయే రోజుల్లో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా మిల్లెట్ల పంపిణీకి చర్యలు
- బలమైన ప్రజా పంపిణీ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- మంత్రి నాదెండ్ల మనోహర్

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** 'ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భవిష్యత్తులో రేషన్ దుకాణాలను మినీ మాల్స్‌గా మారుస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం వాకలపూడి గ్రామంలోని సూరంపూడి కిషోర్ చౌకధరల దుకాణం వద్ద రేషన్ సరకుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్..రాష్ట్రపౌరసరఫరాశాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జాయింట్ కలెక్టర్‌రాహుల్ మీనాఇతర ప్రజాప్రతినితో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి..అధికారులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కృష్ణంశెట్టి గోపాల్‌అనే వృద్ధుడి ఇంటికి వెళ్లి స్వయంగా రేషన్ సరకులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో భవిష్యత్తులో రేషన్‌దుకాణాలను మినీ మాల్స్‌గా మార్పు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రేషన్ షాప్ ద్వారా బియ్యం ఒక్కటే కాకుండా రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు వంటి చిరు ధాన్యాలు అందించేందుకు అవసరమని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29,761 రేషన్ షాపుల ద్వారా ఉదయం నుంచి మొదటి నాలుగు గంటల్లో 8.15 లక్షల కుటుంబాలకు రేషన్ సరుకులు అందించినట్లు ఆయన తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసమే రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేస్తున్నామని ఆయనఅన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ అనేది దశాబ్దాలుగాబలమైన వ్యవస్థని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏర్పాటుచేసిన ఈ వ్యవస్థ ప్రతి గ్రామం,


- తరువాయి 2లో..




# ఎప్పుడైనా పేదలకు

# రేషన్ పంపిణీ..

### – జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** చౌక ధరల దుకాణాల నుంచే కార్డుదారులకు రేషన్ అందించే పాత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించి తిరిగి అమల్లోకి తెచ్చిందని, తద్వారా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ వీలైన సమయంలో రేషన్ కార్డుదారులు వెళ్ళి సరుకులు తెచ్చుకునే వెసులుబాటు లభించిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పంపిణీ వ్యవస్థకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ రేషన్ డీలర్లను ఆదేశించారు. ఆదివారం స్థానిక రెండో వార్డ్ లోని నల్ల వీధిలో 18వ చౌక ధరల దుకాణాన్ని పండుగ వాతావరణంలో గతంలో మాదిరిగా నిర్వహించేలా పునఃప్రారంభించి సీనియర్ సిటిజనులకు రేషన్ అందించే ప్రక్రియను ఈపిఓ మిషన్ల ద్వారా రసీదులు అందించి పంపిణీ చేశారు.


- తరువాయి 2లో..


## పేద కుటుంబాలకు రేషన్ డిపోల ద్వారా

# రేషన్ సరుకులు పంపిణి

### - ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రజల ఇబ్బందులు గుర్తించి, రేషన్ షాపులద్వారా రేషన్ పంపిణికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఆదివారం పెద్దాపురం పట్టణంలోని స్ధానిక 6వ నెంబర్ షాపు వద్ద రేషన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొనిమాట్లాడుతూ ప్రజలకునిత్యావసరాలు నిరాటంకంగా అందిచాలనే లక్ష్యంగా ప్రతీ నెల 1నుండి 15వ తేది వరకు రేషన్ డిపోల వద్ద రేషన్ సరుకులు పంపిణీ చేయడం


- తరువాయి 2లో..


### చౌక డిపోల ద్వారా...

# పేదలకు రేషన్ సరుకులు

### ప్రజల ఇబ్బందులు తొలగేలా శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం



**నిడదవోలు/రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుకి సంతృప్త స్థాయిలో ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ క్రమంలో ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్‌షాపుల ద్వారా నిత్యావసరాల పునః పంపిణీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ రేషన్ పునః పంపిణీని ప్రారంభించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు రేషన్ సరకులు స్వయంగా పంపిణీ చేశారు. ఏపీలోని పేద కుటుంబాలకు చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు అందుబాటులోకి తెచ్చామని,ఇకపైప్రజలకునిత్యావసరాలు నిరాటంకంగా అదించాలనే లక్ష్యంతో పనిచేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు.

**-15 రోజుల పాటు షాపులు ప్రజలకు అందుబాటులో రేషన్ షాపులు..**

**-దివ్యాంగులు,65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకుల పంపిణీ**

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ పునఃపంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల రేషన్ పేద ప్రజలకు చేరువకాలేదన్నారు. గతంలో రేషన్‌డోర్ డెలివరీ పేరుతో నిర్దేశిత పాయింట్లలో మాత్రమే


- తరువాయి 2లో..

# భవిష్యత్తులో మినీ మాల్స్‌గా రేషన్ దుకాణాలు

**మొదటిపేజి తరువాయి**

వార్డులో బలంగా నాటుకు పోయిందన్నారు. అటువంటి వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి తెలిపారు. ఎండీయూ వాహనాలు ఎప్పుడు.. ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదని వీధి చివర ఒక గంట నిలబడి వెళ్లిపోయేవారన్నారు. రేషన్ ఎందుకు ఇవ్వలేదని మహిళలు ఆవేదనతో అడిగితే మేము వెయిట్ చేశాం..మీరే రాలేదని సమాధానం చెప్పేవారన్నారు. మూడు రేషన్ దుకాణాల నుంచి ఎండీయూ వాహనాలు సరుకులు తీసుకునేవి ఆ సరుకులు ఎవరికి పంపిణీ చేశారో లెక్కాపత్రం ఉండేది కాదని గత ప్రభుత్వ హయాంలో అవినీతి ఏ స్థాయిలో ఉండేదంటే ఐదు నెలల నుంచి మూలన పడ్డ వాహనాలు కూడా రేషన్ డెలివరీ చేసినట్లు లెక్కలు చూపించారని మంత్రి వివరించారు. ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమైన నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 8.15 లక్షల కుటుంబాలకు రేషన్ సరుకులు అందిస్తే..అదే వైసీపీ హయాంలో ఒక్క రోజులోనే ఇంటింటికి వెళ్లి 93 శాతం రేషన్ అందించామని లెక్కలు చూపించి ప్రజలను మభ్య పెట్టేవారని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలన్నారు. రేషన్ దుకాణాల్లో ధరల బోర్డులు, స్టాక్ బోర్డులు, పోస్టర్ల ప్రదర్శన సరైన విధంగా ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఏ సమస్య వచ్చినా డిపో వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌స్కాన్ చేసి అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని మంత్రి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి శ్రీకారం చుట్టిన రేషన్ షాపు ద్వారా నిత్యవసర పంపిణీ కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టడంతో నెలలో 15 రోజులలో ఎప్పుడైనా సరుకులు తీసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గతంలో ఎండీయు వాహనాల రాక కోసం ప్రజలు తమ పనులు మానుకుని పడిగాపులు పడాల్సి వచ్చేదని ఎమ్మెల్యే పంతం నానాజీ గతంలో జరిగిన సందర్భాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో 21 మండలాల్లో 1060 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన నిత్యవసర సరుకులను సకాలంలో పంపిణీ చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో ఏపీ ఎస్.ఐ.డి.సి. చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ కడలి ఈశ్వరి, పాడా పీడీ, ఇన్చార్జి కాకినాడ ఆర్డీవో చైత్ర వర్షిణి, లీగల్ మెట్రాలజీ డీసీ ఎన్.జనార్దన్ రావు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 47వార్డ్ సచివాలయ సెక్రెటరీలు ..

**కాకినాడ, మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ సెక్రటరీల పనితీరుపై సిపిఐ జిల్లా సహాయ తోకల ప్రసాద్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ ఎస్.అచ్చుతాపురం 47 వార్డు సచివాలయ సెక్రెటరీ పనితీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇళ్ల స్థలాలమంజూరులో సచివాలయ సెక్రెటరీ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, 47 వార్డులో సచివాలయ సెక్రటరీలుగా పని చేస్తు ప్రజలను చులకన భావంతో వ్యవహరిస్తున్న సెక్రెటరీ పనితీరు కనబడుతుందని, సెక్రటరీల నిర్లక్ష్యం వల్లే వార్డ్ ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు కావడం లేదని, వారం రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదని, కరెంటు స్తంభాలపై చెట్లు కొమ్మలు నరికించాలని, రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగలేకపోవడం వల్ల చీకటిలో ప్రమాదాలు జరుగుతున్నాయని సచివాలయాలకు సెక్రటరీ తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇంటి పన్నులపై అధిక భారాలు విధిస్తు ముక్కు పిండి వసూలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవా, సచివాలయ సెక్రెటరీ పట్టించుకోరా అని ఆయన అన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు పట్టించుకోకుండా అలసత్వం వహిస్తున్న సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కనీసం సమాచారం తెలియజేయడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకి తెలిసేటట్లు అవగాహన కల్పించడంలో వీరు పూర్తిగా విఫలం అయ్యారని ఆయన అన్నారు.

# చౌక డిపోల ద్వారా..పేదలకు రేషన్ సరుకులు

**మొదటిపేజి తరువాయి**

రేషన్ వాహనాల ద్వారా పంపిణీ జరిగేదని తద్వారా ప్రజానీకం ఇబ్బంది పడ్డారని తెలిపారు.క్షేత్రస్థాయిలోరేషన్‌సక్రమంగా పంపిణీకాలేదన్నారు .వృద్ధులు, వికలాంగులు సైతం రేషన్ బండి వద్దకే వచ్చి రేషన్ తీసుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఈ దుర్భర పరిస్థితుల నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంపవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అంశంపై కేబినెట్‌లో కూలంకషంగా చర్చించి రేషన్ షాపుల పునరుద్ధరణపైఏకగ్రీవంగాఆమోదయోగ్య నిర్ణయం తీసుకుంద న్నారు. 15 రోజుల పాటు షాపులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రతిపక్షం రేషన్ షాపులపై దుష్ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవపట్టిస్తూ రాక్షసానందం పొందుతుందని ఆగ్రహిం చారు. దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ప్రతి నియోజకవర్గంలో, మండలం, గ్రామంలో సంబంధిత డేటాను సేకరించామని వారందరికీ ఇంటివద్దనే రేషన్ అందేలా చర్యలు చేపట్టామన్నారు. రేషన్ కార్డుల జారీలో తలెత్తుతున్న ఇబ్బందులు సరి చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 870 చౌక దుకాణాల ద్వారా 5,64,994 మంది కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

**-అర్హులైన పేదలకే రేషన్ పంపిణీ..**

**బియ్యం పక్కదారి పడితే డీలర్లపై చర్యలు.. మంత్రి కందుల దుర్గేష్**

రేషన్ షాపుల ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ విషయంలో అధికారులు, ప్రజలు, రేషన్ షాపు డీలర్ల సహకారం అవసరమన్నారు. బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ షాపు డీలర్లు అర్హులైన పేదలకే పంపిణీ చేయాలన్నారు. బియ్యాన్ని స్వంత వ్యాపారాలకు వినియోగిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రేషన్ డీలర్ల ఇబ్బందులు పరిష్కరిస్తామన్నారు. ఉండ్రాజవరం, పెరవలి మండలాల డీలర్లు స్టాక్ పాయింట్ సమీపంలోని తణుకులో ఉండాలని కోరిన వెంటనే కలెక్టర్ తో మాట్లాడి అమల్లోకి తేవాలని ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు.

**తూర్పుగోదావరిజిల్లావ్యాప్తంగానిడదవోలులోనేఎక్కువ ధాన్యం కొనుగోళ్లు**

**-అదనంగా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు**

నిడదవోలు నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారితమై నదని, పంట దిగుబడి ఎక్కువేనని మంత్రి దుర్గేష్ తెలిపారు.రెక్కాడితేగానీ డొక్కాడని రైతాంగం ఉన్న ప్రదేశం ఇదని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాకు కేటాయిస్తే అందులో 1.20 లక్షల మెట్రిక్ టన్నులు నిడదవోలుకు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైతుల ఇబ్బందులు గమనించి వియత్నాం పర్యటనలో ఉన్నప్పటికీ స్థానిక రైతాంగం సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు.సహజంగా పంట దిగుబడి ఎక్కువ కావడం వల్ల కొన్ని చోట్ల ధాన్యం మిగిలిందన్నారు. వాటి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ విషయమై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో చర్చించి అదనంగా మరో 10000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని చెప్పామన్నారు. కచ్చితంగా ధాన్యం కొనుగోలు చేసి తీరుతామన్నారు. రైతుల విషయంలో మిల్లర్లు ఏ సమస్యతో వచ్చినా పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే మిల్లర్ల కోరిక మేరకు బ్యాంక్ గ్యారంటీ 1:2 నిష్పత్తిలో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనలేని పక్షంలో అవసరమైతే ధాన్యాన్ని ప్రభుత్వం ఇచ్చే ధరకే ప్రత్యేకంగా మిల్లర్ల ద్వారా కొనే ఏర్పాటు చేస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రేపటి నుండి 1800 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తా మన్నారు. ప్రతి ధాన్యం గింజ కొన్న వెంటనే 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. కొన్ని సందర్భాల్లో 6 గంటల్లోనే అందిస్తున్నా మన్నారు. సమర్థుడైన మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో పౌరసరఫరాల శాఖ నడుస్తోందన్నారు. అధికారులుమంచిపనితీరుకనబరచి శాఖ పురోగతికి పాటుపడాలన్నారు.

## ఎప్పుడైనా పేదలకు రేషన్ పంపిణీ..

**మొదటిపేజి తరువాయి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన తూనికలు కొలతలతో నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, వినియోగ దారుల వ్యవహారాల ఆహార సరఫరాలశాఖ నిర్దేశించిన ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా షాపు ముందు భాగంలో ప్రదర్శించి ఆ ప్రకారం విక్రయాలు నిర్వహించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిత్యావసర సరుకులు పారదర్శకంగా జవాబుదారీతనంతో పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. నిర్దిష్ట సమయాలలో రేషన్ పంపిణీ చేయడం రేషన్ కార్డుదారులకు ఊరటను ఇస్తుందన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి మాట్లాడుతూ జిల్లాలో 926 చౌకదారుల దుకా ణాలకు సంబంధించి5 లక్షల 37 వేల మంది కార్డుదారులు ఉన్నారన్నారు. కార్డుదారులు తమకు అనుకూలమైన సమ యాలలో రేషన్ డిపోలకు వెళ్లి సరుకులను పొందవచ్చు నన్నారు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ 15 రోజుల్లో ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని. కార్డుదారులు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ఎప్పుడు కావలిస్తే అపుడు వెళ్లి రేషన్ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే.మాధవి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ.ఉదయ భాస్కర్, మున్సిపల్ అధికారిణి రాణి, తాసిల్దార్ అశోక్ కుమార్, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణబాబు, కౌన్సిలర్లు, డీలర్లు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణి

**మొదటిపేజి తరువాయి**

జరుగుతుందని, దివ్యాంగులు, 65ఏళ్ళు పైబడిన వృద్దులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు డెలివరీ చేయడం జరుగుతుందని ,ప్రజలు ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. అనంతరం రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తుమ్మల పద్మజ, ఆర్డీఓ కె.శ్రీరమణి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, పలువురు కూటమి నాయకులు, రేషన్ డీలర్లు, కార్డుదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జూన్ 3న వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా

**రాజమహేంద్రవరం మేజర్‌న్యూస్** : జూన్ 3 వ తేదీ మంగళవారం ఉదయం "వికాస" ఆధ్వర్యంలో తూర్పు గోదావరీ జిల్లా కలెక్టరేట్‌లో ప్రముఖ 'ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్' కంపెనీలలో ఆపరేటర్ జాబ్స్ సంబంధించి "జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు " వికాస "ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.లచ్చారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళలో ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఉద్యోగాలకు ఐటిఐ,ఇంటర్(ఒకేషనల్) ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు (పురుషులు, మహిళలు) అభ్యర్థులు అర్హులు అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 3 వ తేదీ మంగళవారం " కలెక్టరేట్ "(బొమ్మూరుహార్లిక్స్‌ఫ్యాక్టరీఎదురుగా) రాజమహేంద్ర వరం" వద్ద ఉదయం 9.30 గంటలకు విద్యా అర్హతల సర్టిఫికెట్స్ యొక్క జెరాక్స్ కాపీలతో నేరుగా హాజరుకావలెనని తెలిపారు.మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ లేదా ఫోన్ నంబర్ 7660823903ను సంప్రదించాలని తెలిపారు.

## జూన్ 2న సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం

**కాకినాడ,మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూన్ 2వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్)కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూవిధిగాఉదయం 9:30 గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.

# జిల్లా ప్రణాళికాధికారిగా వెంకటేశ్వర్లు పదవీ విరమణ



– ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు, ప్రణాళికా శాఖ సిబ్బంది

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రణాళికాధికారి (సిపివో) పి.వెంకటేశ్వర్లు 62 ఏళ్లు పూర్తి చేసుకుని మే 31 (శనివారం) న పదవీ విరమణ చేయగా,ఆదివారం అమలాపురంలోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయ ప్రాంగణంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన సేవలను హృదయపూర్వకంగా కొనియాడారు. సుమారు 40 ఏళ్ల ప్రజాసేవా కాలంలో పి.వెంకటేశ్వర్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వివిధ బాధ్యతలు నిర్వహించారు. ప్రణాళికా అమలు, గణాంక విశ్లేషణ, అభివృద్ధి కార్యక్రమాల సమన్వయంలో విశేష దక్షత చూపారు. కార్యపటుత్వం, సమయపాలన,నిబద్ధత, విశ్లేషణాత్మక దృష్టికోణం ఆయన ప్రత్యేకతగానిలిచాయని అధికారులు ప్రశంసించారు. 2022లో నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గుంటూరు నుంచి బదిలీపై వచ్చిన పి.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రణాళికాధికారిగా అమలాపురంలో విశిష్ట సేవలు అందించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిచోటా ఉన్నతాధికారుల మార్గదర్శకత, సహచరుల సహకారం, కార్యాలయ సిబ్బంది సహాయంతోతనపనిని సమర్థంగా నిర్వహించగలిగానన్నారు. ప్రత్యేకంగా కోనసీమ జిల్లాకు బదిలీ అయిన తరువాత కొత్తగా ఏర్పడిన జిల్లా కార్యాలయ వ్యవస్థను పునాది నుంచి ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ప్రారంభంలో నేను నివసిస్తున్న ఇంట్లోనే కార్యాలయం ప్రారంభించి, తర్వాత అప్పటి కలెక్టర్ హిమాన్షు శుక్లా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల సహాయంతో ప్రస్తుత కార్యాలయం ఏర్పాటు చేయగలిగామన్నారు. జిల్లాలో ఉద్యోగ బాధ్యతలలో తనకు మార్గనిర్దేశం చేసిన అప్పటి కలెక్టర్ హిమాన్షు శుక్లా, ప్రస్తుత కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రణాళికాశాఖకు వివిధ శాఖల నుంచి సంబంధిత సమాచారం అందించడంలో సహకరించిన జిల్లా అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబానికి సమయం కేటాయిస్తూ, అవసరమైతే సమాజానికి సేవలందించాలనుకుంటున్నాను అని అన్నారు.

అదే కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆర్. శంకర్ రావు సేవలను కూడా అధికారులు స్మరించారు. ఆయన శాంతస్వభావం, సహకార ధోరణి, నిబద్ధతతో నిండి ఉన్న సేవలకు హాజరైన వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా వారిద్దరికీ శాలువాలు కప్పి, స్మృతిచిహ్నాలు అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారిరామకృష్ణారెడ్డి, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జియం ఇండస్ట్రీస్ పీకేపీ ప్రసాద్, డిడిఎస్ మూర్తి , ప్రణాళికా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళి,ప్రణాళికా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 9 మందికి ఆర్థిక సహాయం



– మంత్రి సుభాష్ చే రూ.7.76 లక్షల చెక్కులు పంపిణీ

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 9 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.7.76 లక్షల చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీచేశారు.రామచంద్రపురం నియోజక వర్గంలోని ఆంద్రంగి,కాపవరం,వెంకటాయపాలెం,కుందూరు, కుయ్యేరు, రామచంద్రపురం, కోలంక, అన్నయ్య పేట తదితర గ్రామాలకు చెందిన బాధితులకు ఈచెక్కులు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ నిధులు వెచ్చించారని మంత్రి సుభాష్ తెలిపారు. బాధితులంతా మెరుగైన వైద్య సహాయం పొంది త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కష్టకాలంలో ఉన్న తమను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించిన, సీఎంకు నారా చంద్రబాబు నాయుడుకు, నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి సుభాష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణలలో నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గంలోజగ్గంపేట మండలం జగ్గంపేట, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకులనుపాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.వృద్దులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా బియ్యం, పంచదార తదితర వస్తువులు అందించాలని తూనికలు కొలతలలో గాని, ప్రజలకు రేషన్ ఇవ్వకపోయినా పీడీ యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను, లబ్దిదారులు బియ్యం అమ్మితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తులూరి నాగబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, ముండ్రు ఎర్రబాబు, వెంట్రా ప్రగద రాంపండు, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో పాల్గొన్న దేవదాయ సిబ్బంది



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎస్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, సురేష్ తదితరులు పాల్గొని యోగాసనాలు, సూర్యనమస్కారాలు చేశారు.

## కూటమిపాలనలో ఇచ్చిన హామీలు సున్నా

–జడ్పిటిసి గుజ్జ విజయ

–వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో సూపర్ సిక్స్ పథకాలు సతికెల పద్దాయని ఎక్కడ అమలుకు నోచుకోలేదని జెడ్పిటిసి గుజ్జా విజయ వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల మరియదాసు ఆరోపించారు. ఆదివారం నాడు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పిటిసి విజయ మరియదాసు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని విమర్శించారు సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చి పేదలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేక వైసిపి నాయకులు పై తప్పుడు కేసులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు ప్రజలను మోసం చేశారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు తల్లికి వందనం నిరుద్యోగ భృతి రైతు భరోసా పథకాలకు మంగళం పలికారని విమర్శించారు. ప్రతి ఇంటికి పేదలకు అందించే రేషన్ పంపిణీ పథకాని నిర్వీర్యం చేశారని వాహనదారులను రోడ్డున పడేశారని అన్నారు. వాలంటరీలకు 10000 ఇస్తానని వారిని రోడ్డున పడేసిన ఘనత బాబుకే దక్కిందన్నారు ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వైఎస్పీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు దీకొండ గంగాధర్ అరవ వెంకట రామారావు ఇంటి పూర్ణానందం గుజ్జా బాబు నోముల కొండలరావు అరవా దివాకర్ పునుగుపాటి భరతమూర్తి సోదా వెంకటేష్ కరక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో మెయిన్స్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కాకినాడ ఎస్పీ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష చివరి రాత పరీక్ష జూన్ 1, 2025 (ఆదివారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రశాంతంగా ముగిసినట్లు ఎగ్జామ్స్ కో.ఆర్డినేటర్. డా.ఎ.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ లో 4447 మందికి గాను 4223 మంది హాజరైనట్టు తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను స్పెషల్ అబ్జర్వర్ జె ఎన్ టి యు కె కాకినాడ ప్రొఫెసర్. డా .బి. బాల కృష్ణ, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. పెద్దాపురం డి.ఎస్.పి. శ్రీ హరిరాజు , జగ్గంపేట సి ఐ ఎ ఆర్ కె శ్రీనివాస్,గండేపల్లి ఎస్ ఐ శివ నాగు పోలీస్ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం జరిగింది.

# చౌక ధరల దుకాణాలను పునఃప్రారంభించిన మంత్రి సుభాష్



- ప్రతినెలా 1 నుంచి 15 వరకు రేషన్ దుకాణాలలో రేషన్
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు.. సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 వరకు రేషన్ తీసుకోవచ్చు
- వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ
- గతంలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ బియ్యం అక్రమంగా తరలింపు
- ఎండియు ఆపరేటర్లకు వాహనాలు ఉచితంగా ఇచ్చాం.. వారి ఉపాధికి ఎటువంటి ఇబ్బంది లేదు.
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,మేజర్న్యూస్** : రాష్ట్రంలో 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులు, రేషన్ దుకాణాలకు రాలేని వారికి ఇంటి వద్దనే రేషన్ అందించడం జరుగుతుందని కార్మికశాఖమంత్రి వాసంశెట్టిసుభాష్ పేర్కొన్నారు.ఆదివారం మంత్రిరామచంద్రపురం పట్టణంలోని ముచ్చుమిల్లులో చౌకధరల దుకాణాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నారు. రేషన్ డీలర్ కొమ్మన సూర్యకుమారి రేషన్ దుకాణాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాలను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతినెల 1 నుంచి 15 తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంటాయని.. లబ్ధిదారులు వీలున్నప్పుడు రేషన్ దుకాణాలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవచ్చు అన్నారు. గతంలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ ఇవ్వడం మూలంగా ఎండియూ ఆపరేటర్లు ఏ సమయంలో తమ వీధిలోకి వస్తారో తెలియక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనాలు తమ వీధిలోకి వచ్చిన ఎండలో నిలుచుని రేషన్ తీసుకోవలసిన పరిస్థితి ఉండేదన్నారు. గతంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించారన్నారు. బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ప్రజలు వారి తీరిక సమయంలో రేషన్ తీసుకోవడానికి వీలుగా తిరిగి రేషన్ దుకాణాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎండియు ఆపరేటర్లకు వాహనాలు ఉచితంగా ఇచ్చామని వారి ఉపాధిని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించలేదన్నారు. రామచంద్రపురం అర్బన్ మరియు రూరల్లో మొత్తం 58 చౌక దుకాణాలు ఉన్నాయని, వీటి ద్వారా 34,738 మంది లబ్ధిదారులు రేషన్ పొందనున్నారన్నారు. వీరిలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు దివ్యాంగులు 5531 కార్డులు ఉన్నాయన్నారు. వీరందరికీ ఇంటి వద్దనే రేషన్ అందిస్తామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తీరిక సమయాలలో వెళ్లి రేషన్ తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు. రామచంద్రపురం న్యూ డివిజనల్ అధికారి డి అఖిల మాట్లాడుతూ ఎండియు ఆపరేటర్లు ఏ సమయంలో వస్తున్నారో తెలియక లబ్ధిదారులు రేషన్ కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో తిరిగి రేషన్ దుకాణాలను పునః ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు తిరిగి సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంటాయన్నారు. రేషన్ షాపులలో ఎలక్ట్రానిక్ కాటా ఉంటుందని, బరువులో తేడా ఉంటే ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. ధరల పట్టిక కూడా సంబంధిత షాపులబయటఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం అనంతరంమంత్రి కె.గంగవరం మండలం గంగవరం లోని డీలర్ తులసి వెంకటలక్ష్మి షాపును ప్రారంభించి లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి, కె.గంగవరంఎంపీడీవో శ్రీనివాస్, ఎంఆర్ఓ మృత్యుంజయ రాజు, రామచంద్రపురం డిప్యూటీ తాసిల్దార్ మాధురి, కే.గంగవరం ఎంపీటీసీ పంపన నాగమణి, సివిల్ సప్లై అధికారులుపాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అక్రమాలకు తావుండదు - టీడీపీ నాయకులు



**ఎటపాక, మేజర్న్యూస్** :రేషన్ బియ్యం పక్కదారి పట్టుతున్న నేపథ్యంలో రేషన్ మొబైల్ వాహనాలను రద్దు చేసి షాప్‌ల వద్దనే బియ్యం పంపిణి చేయాలని నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకోని లబ్ధిదారులకు రేషన్ షాప్‌ల వద్దనే బియ్యం అందిస్తుంది అని ఎటపాక టీడీపీ నాయకులు అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రేషన్ బియ్యం పంపిణి కార్యక్రమాన్ని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మొబైల్ వాహనాల ద్వారా రేషన్ బియ్యం పంపిణి చేస్తు, రేషన్ బియ్యం పక్కదారి పట్టించారు అని, పక్కదారి పట్టుతున్న రేషన్ బియ్యాన్ని నియంత్రిచాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టీసి గోడేటి రవి కుమార్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు,బీజేపీ నాయకులు మూడే సతీష్‌కుమార్, టీడీపీ నాయకులు బాచినేని శ్రీకాంత్, వార్డ్ మెంబర్ యూకే రవి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్యలు లేకుండా రేషన్ పంపిణీ



**అమలాపురం, మేజర్ న్యూస్** : రేషన్ దుకాణాల వద్ద సాంకేతిక సమస్యల వల్ల రేషన్ పంపిణీకి అంతరాయం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటోందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి తెలిపారు. బయోమెట్రిక్ వ్యవస్థలో తలెత్తిన తాత్కాలిక సాంకేతిక సమస్యల కారణంగా రేషన్ అందని లబ్ధిదారుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ నిషాంతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక లోపాలు తలెత్తిన రేషన్ షాపుల వద్ద డీలర్లు లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, రేషన్ పంపిణీ చేయాలన్న స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. సాంకేతిక సమస్యలు పరిష్కారం అయిన తర్వాత, అదే రిజిస్టర్ ఆధారంగా లబ్ధిదారుల బయోమెట్రిక్ వివరాలు సేకరించబడతాయని ఆమె తెలిపారు.ప్రతి నెల 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని.. లబ్ధిదారులు తీరిక సమయాలలో వెళ్లి రేషన్ పొందవచ్చని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

# సింగంపల్లిలో యాంటీ మలేరియా ప్రారంభించిన ఎంపీడీవో



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని సింగంపల్లి గ్రామంలో ఆదివారం యాంటీ మలేరియా మంత్ కార్యక్రమాన్ని ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోమాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత లో భాగంగా, పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని ఫ్రైడే డ్రై డే లో భాగంగా ఇంటి పరిసర ప్రాంతంలో నీటి గుంటలు, తడి లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరుదోమ తెరలు కట్టు కొని మలేరియా, డెంగీ ఫైలరియా మెదడు వాపువ్యాధులు, బోద కాలు నుండి రక్షణ పొందాలన్నారు. దోమల నివారణ కోసం శానిటేషన్, యాంటీ లార్వా ఆపరేషన్ ఫోగింగ్ పంటి కార్యక్రమాలు నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని సర్పంచ్ సుబ్బలక్ష్మి అన్నారు. దోమ తెరలు, దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించుకోవాలని అలానే డ్రైడే ఫ్రైడే ఉపయోగాలు సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు రెడ్డి, ఏఎన్ఎంలు కమల, సన్యాసమ్మ,, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య,అధికారి సత్యనారాయణ, ఆశ వర్కర్ అమ్మి రాజు తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిత్యావసర సరుకుల పంపిణీ

## -పాల్గొన్న తహసిల్దార్ డి.అచ్యుతకుమారి



**పెరవలి, మేజర్ న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి గ్రామంలో జూన్ 1వ తేదీ ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో రేషన్ షాపు ద్వారా మండల తాసిల్దార్ డి అచ్యుతకుమారి నిత్యావసరసరుకుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, ఎంపీటీసీ రాపాక ప్రమీలరాణి లు నిత్యవసర సరుకులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, మాణిక్ రెడ్డి మురళీకృష్ణ, బొడ్డు రామాంజనేయులు, పంపన మావొళ్ళు, సలాది శ్రీహరి, నాగిరెడ్డి నాగేశ్వరరావు బట్నం రవిబాబు మరియు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు,జనసేన నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌పై అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. అలాగే ఇంగ్లీష్ గ్రామర్‌లోని విభక్తుల గురించి ప్రధానోపాధ్యాయులు రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయమే కూటమి ప్రభుత్వ పాలనకు ఆమోదయోగ్యమైన నిర్ణయం





**– రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రజాభిప్రాయమే కూటమి ప్రభుత్వ పాలనకు ఆమోదయోగ్యమైన నిర్ణయమని, ప్రజలతో మమేకమై వారి అవసరాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కాకినాడ సిటీ నియోజకవర్గంలో స్థానిక 34వ డివిజన్ బ్యాంక్ పేట నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని, ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని, వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని, ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు. దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జితేంద్ర, ఎమ్మెస్వో శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మల్లిపూడి వీరు, పొంగా బుజ్జి, బంగారు సూర్యావతి సత్యనారాయణ, మనోహర్ గుప్త, తాజుద్దీన్, రెడ్డనం సత్తిబాబు, పొంగా సత్య, బచ్చు కృష్ణ, పందిరి బాబీ, కోడూరి పెద్ద, అమలకంటి బలరామ్, బాలా, నక్క సూరిబాబు, బంధం అజయ్, పూలపకూర శ్రీనివాస్, కరాటి శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడింపాడులో రేషన్ షాపు వద్ద రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభం



**పెరవలి, మేజర్ న్యూస్** : కడింపాడు గ్రామంలో జూన్ 1వ తేదీ ఆదివారం స్థానిక రేషన్ షాప్ వద్ద రేషన్ సరుకులు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ వృద్ధులు,దివ్యాంగులకు డోర్ డెలివరీ ద్వారా పంపిణీ చేపడతామని పేద కుటుంబాలకు చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు అందుబాటులోకి వచ్చాయని తెలిపి,ప్రజలకు నిత్యావసరాలు నిరాటంకంగా అదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ డోర్ డెలివరీ పేరుతో నిర్దేశిత పాయింట్లలో మాత్రమే రేషన్ వాహనాల ద్వారా పంపిణీ జరిగేదని తద్వారా ప్రజానీకం ఇబ్బంది పడ్డారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కడింపాడు టీడీపీ నాయకులు వర్రే నాగేశ్వరరావు(పెద్దబ్బులు), కౌరు బాబురావు, జనసేన నాయకులు దేవరపు ఏడుకొండలు, గడుగొయ్యల ఫణీంద్ర, జడ్డు పల్లారావు, బీజేపీ నాయకులు కోటిపల్లి చిన్నా. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కాపులకు రిజర్వేషన్ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్** : నిరుపేద కాపులకు విద్యా ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలని జై కాపు సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎస్.ఎస్.ప్రకాశం చినబాబు, రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్నబాబు డిమాండ్ చేసారు. కాకినాడ సాలిపేటలోగల వెక్కి రెసిడెన్సీలో జైకాపు సేన జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు బసవా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కాపు సంఘం నాయకులు బసవా ప్రభాకరరావు ముఖ్యఅతిధిగాను వ్యవస్థాపక అధ్యక్షులు చినబాబు విశిష్ట అతిధిగాను, రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్నబాబు గౌరవ అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సమావేశంలో పాల్గొన్న కాపు నాయకులను పట్టు కండువాలు వేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న బసవా ప్రభాకరరావును కాపు సంఘం నాయకులు సాలువా కప్పి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ చినబాబు మాట్లాడుతూ రానున్న డి.ఎస్.సి.లో కాపులకు 5శాతం కల్పించాలని కోరారు. కార్యదర్శి వెంకన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నినియోజకవర్గాలలో కాపుకమ్యూనిటీహాల్సు నిర్మించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో గళ్ళ రామాంజనేయులు, కూనసాని నాగబాబు, తిక్కా శేషుబాబు, పోలిశెట్టి బాబులు, గోపిశెట్టి నాగరాజు, గుగ్గిలపు విజయలక్ష్మి, తిక్కా సరస్వతి, కంకిపేట గోపాలకృష్ణ బసవా శ్రీనివాసరావు, సూతి శ్రీనివాసరావు, మేడిద శంకరం, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో వెంకన్న ఆలయంలో మాస్టర్ ప్లాన్ అమలు

**– ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన**
**– అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే బండారు**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వివిధ అభివృద్ధి పనులు చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలకు కృషి చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన ఆదివారం ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారంతో కలిసి పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ అభివృద్ధికి టెండర్లు పిలవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య ఉన్నందు వల్ల ఆయా ప్రాంతాల నుండి వచ్చేవారికి తగు చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం అన్న ప్రసాద కేంద్రం వద్ద భోజనం చేస్తున్న భక్తులను భోజన వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కోరడంతో పాటు దర్శన ఏర్పాట్ల గురించి కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనతరం ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే భక్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఎవరైనా సమస్యలు చెప్తే వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే పంజా భాస్కర కృష్ణరావు అనే భక్తుడు స్వామివారికి 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుకు అందించారు. ఈ పరిశీలనలో కూటమి నాయకులు ముదునూరి వెంకట్ రాజు, కూసం పూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు ఉన్నారు.

# సోమవారం జూన్ 2వ తేదీన యధావిధిగా పిజిఆర్ఎస్

- **పిజిఆర్ఎస్‌లో అందచేసిన అర్జిల పరిష్కార స్థాయి 1100 డయల్ చేసి తెలుసుకోవచ్చు**
- **అర్జీలు వెబ్సైట్ నందు నమోదు చేసుకునే అవకాశం**
- **వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 మీ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూన్ 2 వ తేదీ సోమవారం రోజున యధావిధిగా నిర్వహిస్తున్నట్లు, వాట్స్ అప్ గవర్నెన్స్ ద్వారా నేరుగా అర్జీ దాఖలు చేసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100 – మీకోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు అవకాశం ఉంటుందని తెలియ చేశారు. అదే సమయంలో నమోదైన మీ అర్జీ యొక్క పరిష్కార స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. అర్జీలు పరిష్కారం కోసం అర్జీదారులు వెబ్సైట్ నందు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని తెలియ చేశారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ , మండల కేంద్రంలో జూన్ 2 ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగాజూ హజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా "1100" టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా , గతంలో అందచేసిన అర్జిల స్థాయి కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సత్వర పౌర సేవలను పొందేందుకు 9552300009 ఈ గవర్నెన్స్ ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ప్రజలకి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# డిసీసీ బ్యాంక్ తీరుపై రైతుల ఆందోళన



**– సిఈఓ పనితీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే ఆనందరావు హితవు**

**అల్లవరం,మేజర్‌న్యూస్** : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సెంట్రల్ బ్యాంక్ సీఈవో పంపిన సర్కులర్‌పై రైతులు ఆందోళన చేశారు.ఆదివారం కొమరగిరిపట్నం మెట్ల రామ్మూర్తి సహకార సంఘంలో రేషన్ షాప్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే ఐతాబత్తుల ఆనందరావుకు రైతులు సెంట్రల్ బ్యాంక్ సీఈవో సహకార సంఘాలకి పంపిన సర్కులరును ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సీఈవో కొమ్మూరి సత్తిబాబును వివరం అడగగా ఎమ్మెల్యేకి వివరణ తెలిపారు. దీనిపై ఎంఎల్ఏ ఆనందరావు సెంట్రల్ బ్యాంక్ సీఈవో కి ఫోన్ ద్వారా ఈ విషయంపై చర్చించారు. దీనిపై కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది కలిగే పనులు చేయరాదని సూచించి ఈ సర్కులర్ వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ బ్యాంక్ సీఈవో సహకార సంఘాలకు పంపిన సర్కులర్ రైతులకు ఇబ్బంది కలిగేలా ఉన్నాయన్నారు. వివరాల్లోకి వెళ్తే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయదారులకు 2025-26 సంవత్సరాలకు పంట రుణములు మంజూరు చేసిన వాటికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కంటే అధికముగా ఇచ్చిన పంట రుణములను వడ్డీ రేటు 11% వసూలు చేయవలసిందిగా 30-5-2025 తేదీన బ్యాంక్ సీఈఓ సర్కులర్ జారీ చేసినారు. గతంలో వరదలు అనావృష్టి వల్ల వచ్చిన సమయంలో రైతులకు ఉన్న అప్పుపై 50% పెంచి అప్పులు ఇచ్చియున్నారు. ఈ సర్కులర్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పుడు ఈ క్రాప్ట్ సర్టిఫికెట్ ప్రకారము ఎక్కించవలసిందిగా చెప్పియున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం 7% అదనము అప్పునకు 11% వసూలు చేయవలసిందిగా చెప్పి సర్కులర్ ఇచ్చియున్నారు. ఇది మన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో ఇచ్చియున్నారు. అలాగే 65 సంవత్సరములు నిండిన రైతులకు క్రాప్ లోన్ కొత్త అప్పులు ఇవ్వరాదని పేర్కొన్నారు. ఈ సర్కులర్ వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. సెంట్రల్ బ్యాంక్‌సీఈవో పనితీరుపై రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతామని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులుస్పందించిసర్కులర్‌వెనక్కితీసుకోవలసిందిగా కోరుచున్నా రు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడి సోమనాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, గ్రామ సర్పంచ్ రాపాక విజయలక్ష్మి, డీసీఎం చైర్మన్ దాట్ల గోపిరాజు, ఎంపీటీసీ మామిడి శెట్టి శ్రీనివాస్, తాసిల్దార్ నరసింహారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మన్యం సుబ్రహ్మణ్యం,గుని శెట్టి రోహిణి కుమార్, పరసా కిరణ్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ పంపిణీ ప్రారంభం



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీలో ఈ నెల నుండి జిసిసి డిఆర్ డిపోల ద్వారా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిసిసి డిఆర్ డిపో ద్వారా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలో జిసిసి డిఆర్ డిపోలు ద్వారా ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అడ్డతీగల మండలంలో16 రేషన్ షాపుల ద్వారా 11920 మంది కుటుంబాలకు, దేవీపట్టణ మండలంలోని 13 రేషన్ షాపుల ద్వారా 9453 మంది కుటుంబాలకు, గంగవరం మండలంలోని 12 రేషన్ షాపుల ద్వారా 8357 మంది కుటుంబాలకు, మారేడుమిల్లి మండలంలోని 14 రేషన్ షాపుల ద్వారా 5618 మంది కుటుంబాలకు, రాజవొమ్మంగి మండలంలో 16 రేషన్ షాపుల ద్వారా 12898 మంది కుటుంబాలకు, రంపచోడవరం మండలంలోని 17 రేషన్ షాపుల ద్వారా 10685 మంది కుటుంబాలకు, వై.రామవరం మండలంలోని 15 రేషన్ షాపుల ద్వారా 8732 మంది కుటుంబాలకు మొత్తం 103 రేషన్ షాపుల ద్వారా 67663 మంది కుటుంబాలకు ప్రతి నెల ఒకటవ తారీఖు నుండి 15వ తారీకు వరకు జిసిసి డిఆర్ డిపోల ద్వారా అదేవిధంగా రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు అదేవిధంగా వికలాంగులకు జిసిసి డిఆర్ రిపోర్ట్ ద్వారా ఇండ్ల వద్దకు వెళ్లి ఉచిత రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అనంతరం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులతో రేషన్ బియ్యం సరఫరాకు సంబంధించిన అభిప్రాయాలను సబ్ కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం పంచాయతీ సర్పంచ్ మంగ బొజ్జయ్య, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఏఎస్ఓ విజయ భాస్కర్, రంపచోడవరం తాసిల్దార్ పి.రామకృష్ణ, సూపర్ బజార్ సేల్స్ మెన్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు!



**– రోడ్డున పడ్డ చిరు వ్యాపారులు**

**– విద్యుత్ మీటర్లు తీసివేయడంతో ఇబ్బందులు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రంపచోడవరంలో మెయిన్ రోడ్ కాంప్లెక్స్ రోడ్‌లో ఆక్రమణలు తొలగింపుకార్యక్రమంకొనసాగుతోంది. రంపచోడవరం లో ఆదివారంవారపు సంత వ్యాపారం పోయి చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయారు. మరోవైపు భవనాలు మిషన్లతో కొట్టడం ఆపకపోవడంతో వ్యాపారులు వారి ఆస్తులకు తీవ్రనష్టం వాటిల్లింది. కొంతమంది వ్యాపారులు



తామే ఆక్రమణలు తొలగించుకుంటామని అధికారులను వేడుకున్నారు. ఆక్రమణలు తొలగింపుతో వ్యాపారులుసామాన్లు సర్దుకోవడం, చిందర వందరగా మారడంతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరోవైపు ఆక్రమణ స్థలాల్లో వ్యాపారులకు చెందినవిద్యుత్ సర్వీస్‌మీటర్లు తొలగించడంతో చీకట్లో వ్యాపారులు కాలం గడపాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. అయితే ఆక్రమణలు తొలగించిన తర్వాత విద్యుత్ మీటర్లు తిరిగి వినియోగదారులకు ఇచ్చేస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.కాగా ఆక్రమణలుతొలగింపులో భాగంగా దుకాణదారులు షట్టర్లుతొలగించడానికి, ఇతరపనులుచేయడానికి పనివారు ఎక్కువ డిమాండ్ చేయడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఆక్రమణ తొలగింపులో సమానంగా అన్నిచోట్ల తీయడం లేదని మరి కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.అయితే ఆక్రమణలు తొలగింపులో ఎటువంటి మినహాయింపులు ఉండవని, అందరిని సమానంగా తొలగించడం జరుగుతుందనిఈ విషయంలో వ్యాపారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పిఠాపురంలో జనసేన, టిడిపి మధ్య బయటపడ్డ విభేదాలు

**-మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకార సభలో ఘటన**



**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురంలో జనసేన టిడిపి మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించారు. ఆదివారం పిఠాపురం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరు కావడంతో... ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి చేరుకోకముందు మాజీ ఎమ్మెల్యే టిడిపి అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తన అనుచరులతో కార్యక్రమానికి ర్యాలీగా తరలి వచ్చారు. జై వర్మ అంటూ టిడిపి కార్యకర్తల నినాదాలు చేయడంతో జనసేన కార్యకర్తలు కూడా జై పవన్ కళ్యాణ్ జై జనసేన అంటూ పోటాపోటీ నినాదాలతో ప్రమాణ స్వీకార ప్రాంగణం హోరెత్తింది. పిఠాపురం వర్మ అడ్డా అని టిడిపి నాయకులు కార్యకర్తలు నినాదాలు చేస్తుంటే... పిఠాపురం పవన్ కళ్యాణ్ అడ్డా అంటూ జనసేన నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇరు పార్టీల కార్యకర్తల నినాదాలతో ఒకానొక దశలో తోపులాటకు దారితీసి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పిఠాపు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు వర్గాలకు నచ్చజెప్పి శాంతింపజేశారు.

## ప్రమాదానికి గురైన కార్మికునికి ఆర్థిక సహాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పనిచేస్తూ ప్రమాదానికి గురైన పెయింటింగ్ వర్కర్ దువ్వ వీరబాబు కుటుంబానికి పాండవగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రూ.33,000/- లు కార్మికుల నుండి సేకరించి వీరబాబు కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ, కార్యదర్శి యాసలపు రమేష్, కోశాధికారి కరణం ప్రసాదరావు, శెట్టి రాజు, ఆర్.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, సంక్షేమ పథకం అమలులో లేక భవన నిర్మాణ కార్మికులకు ఏ పథకం రావడం లేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికులుకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.

# శ్రీ తలుపులమ్మ దేవస్థానానికి పోటెత్తిన భక్తులు





**తుని,మేజర్‌న్యూస్** : శ్రీ తలుపులమ్మ దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం ఆలయ తెరుచు సమయములో ఉదయం గం.6.00ల నుండి సాయంత్రం గం.6.00ల వరకు సుమారు 30,000 మంది శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రసాదముల విక్రయం ద్వారా రూ.2,11,455లు, పూజా టిక్కెట్లు ద్వారా రూ.2,13,300లు, కేశకండన టిక్కెట్లు ద్వారా రూ.24,040లు, వాహనపూజలు టిక్కెట్లు ద్వారా రూ.5,010లు, కాటేజీలు ద్వారా రూ.85,956లు, ఇతర మిసిలేనియస్ డొనేషన్లు ద్వారా రూ.1,44,033లు వెరసి మొత్తం రూ.6,83,794లు ఆదాయం వచ్చినదని కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు తెలియజేసారు.

# సహజ వనరులపై ఆంధ్రాకు వాటా
# దక్కాలని రాజమండ్రి లో రాష్ట్ర సదస్సు




–విశాఖ ఉక్కు ప్రేవేటికరణపై చంద్రబాబు, పవన్ మౌనం వీడాలి
–పాత్రికేయుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రం లోని కృష్ణ గోదావరి బేసిన్‌లో లభ్యమవుతున్న గ్యాస్ చమురు సహజ వనరుల పై అప్పుల్లో ఉన్న ఆంధ్రాకు వాటా దక్కాలని కోరుతూ జూలైలో రాజమండ్రిలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్షల కోట్ల విలువైన సహజ సంపాదనలను కార్పొరేషన్ సంస్థలు దోచుకుపోతున్నాయని ఈ రాష్ట్ర ప్రజలు ఆ దోపిడీ అడ్డుకోవాలని ముప్పాళ్ళ అన్నారు. కేజీ బేసిన్లో బొంబాయి కంటే సమరు నిలవలు ఇక్కడే ఉన్నాయని ఆయన అన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద సమురు శాతం ఆంధ్రప్రదేశ్లో ఉందన్నారు ఇక్కడ నుంచి 60 లక్షల కోట్ల విలువైన సమురు నిలవలను కార్పొరేషన్ సంస్థలు తరలించిపోతున్నాయన్నారు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 38.39 బి ప్రకారం సహజ వనరులు ఏ ప్రాంతంలో వెలికి తీసిన ఆ ప్రాంత అభివృద్ధికి 30 శాతం ఖర్చు చేయాలని ఉన్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఏ సంక్షేమ కార్యక్రమం చేపట్టాలన్న అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఈ సమురు వాటాపై దృష్టి పెట్టి మేము చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రావాలని ఆయన పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ ఆపాలని గత నెల రోజులుగా విశాఖపట్నంలో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు డిప్యూటీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నోరు మెదపడం లేదని ఆయన విమర్శించారు. అప్పటి ప్రతిపక్షంగా ఉన్నపుడు కూటమి నేతలు విశాఖ స్టీల్ పై పెద్ద రచ్చ చేశారని ఇప్పుడు మౌనం వహిస్తున్న రని ఆయన గుర్తు చేశారు విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సిపిఐ అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని ముప్పాళ్ళ తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ రేపు జరిగే ఇళ్ల స్థలాల ఉద్యమానికి రాజమండ్రి ప్రజానీకం పెద్ద ఎత్తున తరలిరావాలని మధు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రావు రాంబాబు నగర కార్యదర్శి వి కొండలరావు సహాయ కార్యదర్శి సప్ప రమణ నగర కార్యవర్గ సభ్యులు పి లావణ్య పి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త
# వెంకటేశ్వరరావు(కొండబాబు)కు ఎన్టీఆర్ స్మారక అవార్డు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా విజయవాడ సిద్ధార్థ కళాశాల కళావేదికపై ఎక్సరే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వారు జగ్గంపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, లైన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్, ఆర్యవైశ్య సేవా సంఘం, వనిత క్లబ్, వాసవి క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక సేవలు చేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)కు ఎన్టీఆర్ స్మారక అవార్డు ప్రముఖ సినీ నటులు నట కిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కొత్తకొండ బాబు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని పేదవారి కి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించిన ఆ మహనీయుడి స్మారక అవార్డు అందుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్న కొత్త కొండబాబుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజవర్గంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి గొలుసు ప్రార్ధసారథి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్రావు, బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం





– రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** నిత్యావసర వస్తువులలో ఎటువంటి అక్రమాలు జరగకూడదన్న ఉద్దేశంతో పాత విధానాన్ని తిరిగి అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెప్పారు. ఆయన ఆదివారం ఆత్రేయపురం గ్రామంలో డీలర్ల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అక్రమ బియ్యం రవాణా జరగడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వికలాంగులకు వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకే పట్టుకెళ్ళి అందించనున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని, ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులనుపాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు. ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు. దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని చెప్పారు.

అలాగే కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజుతో కలిసి ఎన్నాళ్ళనుండో అభివృద్ధికి నోచుకోని రోడ్లను పరిశీలించారు. త్వరితగతిన రోడ్ల నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరరావు, కూటమి నాయకులు కరుటూరి నరసింహారావు, కూసంపూడి రామకృష్ణంరాజు, జుజ్జవరపు హరిబాబ,ు గెడ్డం సుధా, దండు రాంబాబు, ముక్కవల్లి శ్రీరామచంద్రమూర్తి, చిటికెన సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టం మేరకే
# కూటమి ప్రభుత్వం నిర్ణయం



**పెరవలి,మేజర్‌న్యూస్ :** కానూరు అగ్రహారం గ్రామం రేషన్ దుకాణంలో జూన్ ఒకటవ తేదీ ఆదివారం పెరవలి మండల తెలుగు యువత అధ్యక్షులు హనుమంతు సుబ్రహ్మణ్యం మరియు కూటమి నాయకులు నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పెరవలి మండలం కానూరుఅగ్రహారం గ్రామంలో షాప్ నెంబరు 0530036 నందు కూటమి నాయకులు ప్రారంభించాము అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులనుపాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని కూటమి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అలపాటి విద్యాసాగర్‌కు
# గజమాలతో సత్కారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవోస్ సంఘ రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న అలపాటి విద్యాసాగర్‌ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తరపున గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు, కార్యదర్శి కామ్రేడ్ పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్రఉపాధ్యక్షులు కామ్రేడ్ పసుపులేటి శ్రీనివాస్, ఎపిటిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పాము శ్రీనివాస్, ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరేళ్ళ చంద్రరావు, సంయుక్త కార్యదర్శి కె.వి.ఎన్.వి.ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి కామ్రేడ్ యేరుబండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలకు సాగు త్రాగు నీటి విడుదల

**– రైతులు నాట్లు వేసుకునేందుకు ముందస్తు సాగునీరు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తూర్పు, మధ్య పశ్చిమ డెల్టాలకు త్వరితగతిన నాట్లు వేసుకుని తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు గురికాకుండా ఉండేందుకే ముందస్తుగా సాగునీరు విడుదల చేస్తున్నట్లు కోనసీమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆదివారం జిల్లా ప్రాజెక్టు కమిటీ డిప్యూటీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఎస్ఈ వెంకటస్వామిలతో కలిసి మధ్య డెల్టాకు పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ డెల్టాలో రూ.13 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. అలాగే లొల్ల మెర్లపాలెం వద్ద సైఫన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి, ఇందుకోసం సాగునీటిని తొలుతగా 100 క్యూసెక్కుల మేర విడుదల చేసినట్లు చెప్పారు. దశలవారీగా నీటిని పెంపుదల చేసి జిల్లాలో సాగునీటి ఇబ్బందుల్లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగేంద్రకుమార్, అయినవిల్లి డిసీ చైర్మన్ కాకర శ్రీనివాస్, వైస్ చైర్మన్ సరిపెల్లి శ్రీనివాసరాజు, అమలాపురం డీసీ చైర్మన్ వెంకటేశ్వరారవు, ఏఈ వెన్నా సాయి మాధవ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలతోనే ప్రజలకు మేలు

-29,761 రేషన్ షాపుల ద్వారా రూ. 1.46 కోట్ల కుటుంబాలకు పంపిణీ

-రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించాం

-65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్

-రేషన్ దుకాణాల ద్వారా పంపిణీతో ప్రభుత్వానికి రూ. 385 కోట్లు ఆదా

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్





**పిఠాపురం,మేజర్‌న్యూస్** : ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పిఠాపురం పట్టణంలో ఆదివారం మంత్రి పర్యటించారు. మొదట సకలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం పిఠాపురం పట్టణం లోని 18వ వార్డు గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధి వద్ద ఉన్న బచ్చు అంజని పద్మావతి రేషన్ షాప్ ద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని, లబ్ధిదారులు రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే కాకుండా...తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఇంటింటికీ రేషన్ పేరిట గత ప్రభుత్వం దాదాపు రూ.17 వందల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేస్తే... కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీతో దాదాపు రూ.385 కోట్ల ప్రజా ధనం ఆదా అవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పని చేయాలని మంత్రి సూచించారు. "రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో రేషన్ షాపులను పునః ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 29,761 రేషన్ షాపులకుగానూ 24,795 షాపులలో ఆదివారం ఉదయం నుంచే సరుకుల పంపిణీని ప్రారంభమైయిందన్నారు.

ఆదివారాల్లోనూ సరుకుల పంపిణీ చేయడంతో పాటు, ప్రతి నెలా 1 నుంచి 15 తేదీ వరకు... ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని మంత్రి వెల్లడించారు.

**-డీలర్లపై చర్యలు**..తూకాల్లో వ్యత్యాసం ఉన్నా, సరుకులు లేవని తిప్పి పంపినా డీలర్లపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. డీలర్లు ఈ-పోస్, వేయింగ్ మెషీన్ల పని తీరును ముందుగానే పరిశీలించుకోవాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయ మార్గాల్లో సరుకుల పంపిణీ చేయాలన్నారు. సరుకుల పంపిణీ సమాచార కోసం కొత్తగా ఒక యాప్ ను రూపకల్పన చేస్తున్నామని, ఏ రోజు ఎంత రేషన్ పంపిణీ చేశాం.. ఎంత మందికి అందించాం వంటి విషయాలు ఎప్పటికప్పుడు నమోదయ్యేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేలా రేషన్ షాపుల్లో భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకొస్తామన్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్, రేషన్ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిత్యవసర సరుకులు పంపిణీలో లబ్ధిదారులకు ఏదైనా సమస్య తలెత్తితే సులువుగా ఫిర్యాదు చేసేలా షాపు వద్దే క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని మంత్రి నాదెండ్ల తెలిపారు.

**-రైస్ స్మగ్లింగ్ చేసే వారిపై పీడీ యాక్ట్**...రైస్ స్మగ్లింగ్ చేసే వారిని పీడీ యాక్ట్ ఎందుకు తీసుకొచ్చామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ మాఫియాకు చెక్ పెట్టామని, అన్ని పోర్టుల్లో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. కాకినాడ, విశాఖ పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా పటిష్టభద్రత ఏర్పాటు చేశామని, కాకినాడ పోర్టు దగ్గర ఏర్పాటు చేసినట్లే... నెల్లూరు జిల్లా తడ వద్ద, కృష్ణపట్నం పోర్టు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడా పక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# అనపర్తిలో "వెన్నుపోటు దినం" పోస్టర్ ఆవిష్కరించిన చెల్లబోయిన



**అనపర్తి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అంధకారం చేస్తున్నారని, విధ్వంసం చేస్తున్నారని, నాడు మామకు వెన్నుపోటు పొడిచి తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యారని, తప్పుడు వాగ్దానాలతోప్రజలకు వెన్నుపోటు పొడిచి మరొకసారి ముఖ్యమంత్రి అయ్యారని, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంబంధించి ఏ పథకం అమలు చేసిన దానిని స్కాం అని నేడు ప్రజలకు ఏ పథకాల అమలు చేయకపోయినా స్కీమ్ అని ఇదే బాబు నైజం అని తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్సీపి అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం అనపర్తి లోని పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జూన్ 4వ తేదీన తలపెట్టిన "వెన్నుపోటు దినం" కార్యక్రమం పోస్టర్ ను చెల్లిబోయిన వేణుగోపాల కృష్ణఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సౌలభ్యం కోసం వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చక్కటి వ్యవస్థను ఏర్పాటు చేస్తే ఆ వ్యవస్థలను విధ్వంసం చేసి ప్రజలకు కష్టం కలిగిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థని జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తే నేడు ఆ వ్యవస్థను రద్దుచేసి ప్రజలను కష్టపెడుతున్నారని, నాడు పరిమితంగా మద్యం షాపులు నడిపితే నేడు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యాన్ని అందుబాటులోకి తెచ్చి, ఆంధ్రప్రదేశ్ ను మద్యాంధ్రప్రదేశ్ గా మార్చారని, విచ్చలవిడిగా గంజాయి ని ప్రోత్సహించి యువతని నాశనం చేస్తున్నారని, ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని, ఇప్పటికే సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సూపర్ సిక్స్ అమలు చేయాలని కోరుతూ వై ఎస్ ఆర్ సి పి జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా నిర్వహించాలని తలపెట్టిందని, ఈ కార్యక్రమం రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో జరుగుతుందని అనపర్తి నియోజకవర్గం లో నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన ఉదయం 9 గంటలకు అనపర్తి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ మొదలుపెట్టి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించి ప్రజలకు మేలు జరిగేలా మనందరం అండగా నిలవాలని అన్నారు.

అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , పార్టీ జిల్లా అధికార ప్రతినిధిసబ్బెళ్ళ కృష్ణారెడ్డి రాష్ట్ర బూత్ కమిటీ విభాగం సెక్రటరీ బొద్దు ముత్యాలరావు, జిల్లా వాణిజ విభాగం అధ్యక్షులు వల్లభ శెట్టి రామ సతీష్, అనపర్తి పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంఘ సభ్యత్వం నమోదు వేగవంతం చేయాలి

-మహిళా అధ్యక్షురాలు వసంత సాగర్



**చింతూరు, మేజర్ న్యూస్** : చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఎర్రంపేట నందు డేవిడ్ స్వగృహం నందు ఆదివారం మండల కార్యవర్గ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు లాడే శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇంటి సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ సంఘం అభ్యున్నతికి మరియు ఎదుగుదలకు తీసుకోవలసిన చర్యల గురించి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలం సేకరణ గురించి మాట్లాడటం జరిగింది. అనంతరం సంఘ మహిళా ఉపాధ్యక్షురాలు వసంత సాగర్ మట్లాడుతూ సంఘం సభ్యత్వం నమోదు, సంఘ సభ్యులు అందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రెజరర్ గుండెపోగు శ్రీనివాసరావు, మెల్లెం నాగేంద్ర, నక్కా రజని కుమార్, చదలవాడ కృపాకర్, ఊబా హరవింద్, చిడుమూరు ఏరియా కో ఆర్డినేటర్ కట్టా శ్రీనివాస్, కట్టా రామకృష్ణ, పత్రా వెంకటేశ్వర్లు, సీహెచ్ శ్రీను, గంట్ల శ్రీను, పాగా ప్రసంగి, తిమోతి, గంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**కాకినాడ,మేజర్‌న్యూస్**:జగన్నాథపురంలోనిశ్రీ వేంకటేశ్వం స్వామి ఆలయాన్ని పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తన సతీమణి మహాలక్ష్మితో కలిసి దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న వారిని దేవస్థాన అధికారులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తీసుకున్న నేత దంపతులు, ఆలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## "వెన్నుపోటు దినం" పోస్టర్ ఆవిష్కరణ



-పోస్టర్ ఆవిష్కరించిన పిఠాపురం వైసీపీ ఇంచార్జి వంగా గీతా విశ్వనాథ్

**పిఠాపురం, మేజర్ న్యూస్** : వైఎస్ఆర్సీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... జూన్ 4వ తేదీన చేపట్టనున్న వెన్ను పోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మాజీ ఎంపీ పిఠాపురం వైసిపి ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్ స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలను ఇచ్చి అవి ఏమీ నెరవేర్చకుండా ప్రజలను నవ్వి పెడుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. జూన్ 4 తారీకు అనగా బుధవారం జరుగు వెన్నుపోటు దినం ధర్నా కార్యక్రమంలో... వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మరియు పిఠాపురం నియోజకవర్గ ప్రజలు మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.